

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 10 జూలై 2025 పేజీలు : 10

## ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీ



పంట మార్పిడిని ప్రోత్సహిస్తూ, మూడు రెట్లు అధిక దిగుబడి కలిగించే బహువార్షిక వాణిజ్య పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం రాయితీ కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు . బుధవారం సంగారెడ్డి జిల్లా , జహీరాబాద్ మండలం, గోవిందపూర్ గ్రామంలోని రైతు నాగిశెట్టి రాథోడ్ పొలంలో జిల్లా ఉద్యానశాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం పి. ప్రావీణ్య హాజరై మొక్కలను నాటారు .


## ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సమగ్ర విద్య , శ్రేయస్సు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.

జహీరాబాద్ మండల , హెూతి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ( మైనారిటీ ) , జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు .ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు . అనంతరం క్లాస్ రూములను పరిశీలించిన కల్లెక్టర్ , విద్యార్థులతో మాట్లాడారు ,పాఠ్య పుస్తకాలు , ఏకరూప దుస్తులు అందరికి అందాయా అని అడిగి తెలుసు కున్నారు . విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు నూతన శైలి బోధనా పద్ధతులు పాటించాలంటూ ఉపాధ్యాయులకు సూచనలు



# ఊరు గొప్ప పేరు దిబ్బ

- ఎక్కడ చూసిన చిన్నవానకే చిత్తడి
- పట్టణంలో మురుగు కాల్వ ప్రణాళిక ఎక్కడ
- డబుల్ బెడ్ రూమ్ పట్టణానికి రోడ్డు అతి భయంకరం



## పేట పట్టణం పరిస్థితి



# పచ్చదనం దిశగా ప్రయాణం చేద్దాం

**పర్యావరణాన్ని కాపాడుదాం**

**జిల్లా క్రీడా యువజన అధికారి జంగపల్లి వెంకట నరసయ్య**

**హుస్నాబాద్, జూలై 09 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నెహ్రు యువ కేంద్ర మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అమ్మ చెట్టును కాపాడుదాం అని విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షురాలుగా ప్రత్యేక అధికారిని రాగుల మమత యాదవ్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడ యువజన అధికారి జంగపల్లి వెంకట నరసయ్య విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వనమోత్సవ కార్యక్రమం నిర్వహిస్తుందని అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు అమ్మ చెట్టును పెంచుదాం ఆరోగ్యమైన వాతావరణాన్ని కల్పిద్దామని అన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు క్రీడలు ఆడితే ఆరోగ్యమే మహాభాగ్యము సూక్తిని వివరించారు. ప్రజలకు పర్యావరణ పరిరక్షణ కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ విద్యార్థులకు చైతన్యం చేయడం సంతోషకరమని అన్నారు. ఇంటికో చెట్టు ఊరంతా వనం అనే నినాదంతో ముందుకు పోదామని ఇంటి వద్ద మొక్కలను పెంచాలని పచ్చదనం దిశగా ప్రయాణం చేద్దాం అని విద్యార్థులకు ప్రజలకు పిలిపించారు. ప్రకృతిని ప్రేమించండి పర్యావరణ రక్షించండి పర్యావరణహితం మన అభిమతం కావాలి కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని వేడుకున్నారు. సమాజమంతా పర్యావరణం కోసం ఆలోచించాలని కోరారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ మాట్లాడుతూ నెహ్రు యువ కేంద్ర ద్వారా సిద్దిపేట జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు చిత్రలేఖనం ఉపన్యాస పోటీలు వ్యాసరజ పోటీలు వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మ చెట్టు ఎంతో అందమైనదని మొక్కలు పెంచడంలో విద్యార్థులు పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. మన ఇంటి వద్ద ఎన్ని ముక్కలు పెట్టాం నీటిని పోస్తున్నామా అని ఆలోచన చేయాలని కోరారు. చేయి చేయి కలుపుదాం ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం భవిష్యత్తు తరాలను కాపాడుదాం అని వారన్నారు. పర్యావరణాన్ని సంరక్షించుకుంటే ఆరోగ్యం అంతమైన సమాజ నిర్మాణం అవుతుందని అటువైపు ప్రజలు ఆలోచించాలని కోరారు. మొక్కలు నాటండి ప్రతి జీవికి స్వచ్ఛమైన గాలిని అందించండి అని వారి కోరారు ఎండతో వేడి ఉష్ణోగ్రత ఉందో తెలుసుకోవాలని ప్రశ్నించారు అడవులను సంరక్షించాలని మొక్కలు పెంచితే ఉష్ణోగ్రత తగ్గుతుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. అందరం కూడా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దామని ప్రతిమ బునారు. ఈ పుడమి మీద ఉన్న జీవరాశులు వృక్ష సంపద కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కాలుష్యాన్ని తగ్గిద్దాం మొక్కలను పెంచుదాం అనే నినాదంతో ముందుకు సాగుదామని ఆయనే ప్రజల్ని వేడుకున్నారు. మొక్కలు నాటుదాం భావితరాలకు భవిష్యత్తును ఇద్దాం వారు అన్నారు పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత గుర్తించాలని పేర్కొన్నారు. మొక్కలు పెంచితేనే మానవ మునగడ కోరారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు.



జీవరాసులను కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉందని గుర్తు చేశారు. అడవి సంపదను కాపాడాలని ఇంటివద్ద చెట్లను పెంచండి అని ప్రజలకు విద్యార్థులకు వృక్షో రక్షితి రక్షిత అని పిలుపునిచ్చారు. పర్యావరణ దిక్సూచి సహజమైన అడవి సంపదని అన్నారు. వేసవి తాపం నుంచి.పశుపక్షాదులను కాపాడాలని పర్యావరణంలో జరుగుతున్నటువంటి వాతావరణ మార్పులకు కారణమైన మానవుడు మళ్ళీ పర్యావరణ పరిరక్షణ కోసం ఆలోచించి ప్రకృతిలో మానవుడు చేస్తున్న వికృతిని ఆపాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా ఆలోచించాలని వేడుకున్నారు. ఇలాంటి పర్యావరణ మహా ఉద్యమంలో విద్యార్థులు యువత సమాజం కలిసి రావాలని అన్నారు. వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి సాన్విత, ద్వితీయ బహుమతి సహస్ర చిత్రలేఖనంలో ప్రథమ బహుమతి స్పందన, ద్వితీయ బహుమతి స్వాతిక ముఖ్య అతిథి వెంకట నరసయ్య చేతులు మీదుగా అందించడం జరిగింది. తదనంతరం జిల్లా క్రీడా యువజన అధికారిగా నియామకం అయినందుకు ప్రథమసారిగా మా సంకల్ప సచ్చంద సేవ సంస్థ కార్యక్రమానికి హాజరైనందుకు వారికి ఘనంగా శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా గుడిహత్నూర్ జాతీయ రహదారి

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ వద్ద జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. అతి వేగం.. నిబంధనలు పాటించకపోవడం.. తదితర కారణలే మైనా తరచూ గుడిహత్నూర్ వద్ద జాతీయ రహదారి 44తో పాటు ఇతర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో రహదారులు నెత్తురోడుతుండగా, విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. బాధిత కుటుంబాల్లో విషాదం నింపుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే పోలీసు, రవాణా శాఖాధికారులు హడావుడి చేసి మళ్లీ మరిచిపోతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ రహదారి కొన్ని ప్రాంతాల్లో ఏటవాలుగా ఉండటం, లారీలు అతివేగంగా రావడం, న్యూట్రల్ చేయడంతో ఈ ప్రమాదాలు సంభవిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే లారీలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తుండడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వీటిని జాతీయ రహదారి అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించినప్పటికీ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. జిల్లాలోని భోరజ్ చెక్ పోస్టు, గుడిహత్నూర్ మండలంలోని మేకలగండి, సీతాగోంది, డోంగర్ గావ్, నేరడిగొండ, తదితర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా గుడిహత్నూర్ మండలకేంద్రంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఇదే విషయంలో జాతీయ రహదారి గుండా ఉండే ప్రాంతాలు కుప్టి, బోథ్ ఎక్స్ రోడ్, ఉట్నూర్ ఎక్స్ రోడ్ ప్రాంతాలు సైతం ప్రమాదాలకు కేంద్రంగా మారుతున్నాయి.రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత విషయం తమ పరిధిలోకి రాదని చెబుతుండటం, ఆర్.అండ్.బి. శాఖ వారే పర్యవేక్షిస్తున్నారని పేర్కొనడం.. ఆర్.అండ్.బీ శాఖ అధికారులు రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. అయితే జిల్లాలోని జాతీయ రహదారి 44 నేరడిగొండ నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు ఫోర్ లేన్ హైవేపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళల్లో మితిమీరిన వేగంతో నడపడంతో చిన్న వాహనాలను ఢీకొడుతున్నాయి. ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులు బ్లాక్ స్పాట్లు గుర్తించినా సరిచేయడం లేదు. సర్వీసు రోడ్లు, అక్కడక్కడా అండర్ పాస్ లు వంటివి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. లారీ, ఐచర్, తదితర భారీ వాహనాల డ్రైవర్లు గుడిహత్నూర్ ధాబా నుండి సీతాగొంది వరకు న్యూట్రల్ చేసి తీసుకెళ్లడంతో స్పీడ్ అదుపు చేయలేక ఇటీవలే ఎన్నో వాహనాలు అదుపుతప్పి ఇతర వాహనాలను ఢీకొని ప్రమాదాలు జరిగాయి.అసలు చాలామంది వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు నిబంధనలు పాటించడం లేదు. దీంతోనే తరచూ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గుడిహత్నూర్ బస్టాండు సమీపంలో రోడ్డుపైనే వాహనాలు నిలపడడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్లో వాహనాలను తీసుకెళ్లడం, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటోలు, జీపులు, కార్లలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, తదితర కారణాలతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు భద్రత చర్యలు చేపట్టకపోవడంతో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. రవాణా శాఖాధికారులు తనిఖీలు నామమాత్రంగా చేపట్టడంతోనే వాహనదారులు నిబంధనలను పాటించడం లేదనే ప్రచారం కొనసాగుతోంది. దీంతోనే అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది మృత్యువాత పడ్డారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. గత 2022లో 234 ప్రమాదాలు జరగగా 137 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 లో 286 ప్రమాదాలు జరగగా 126 మంది ప్రాణాలు కోల్పోయారు. 2024లో 349 ప్రమాదాలు జరగగా 136 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 2025 లో గత జూన్ నెల వరకు 137 ప్రమాదాలు జరగగా 51 మంది మరణించారు. 137 మంది క్షతగాత్రులయ్యారు. దీనిపై పోలీసులు జిల్లాలో 20 బ్లాక్ స్పాట్ లను గుర్తించారు.నేరడిగొండ మండలంలోని దూద్ గండి నుంచి బంధం ఎక్స్ రోడ్ వరకు, లఖంపూర్, రోల్ మామడ, నేరడిగొండ, ఇచ్చోడ మండలంలో రన్ని జిన్నింగ్ మిల్లు ప్రాంతంలో, ఆదిలాబాద్ వైపు వెళ్లే బైపాస్ వద్ద, గుడిహత్నూర్ మండలంలో మన్నూర్, మేకలగండి, ఈద్గా వద్ద, వాగాపూర్ ఎక్స్ రోడ్, సీతాగోంది, మావల మండలంలో దేవాపూర్ చెక్ పోస్టు, మావల బైపాస్, జైనథ్ మండలంలోని పూసాయి వద్ద జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను గుర్తించగా, ఇంద్రవెల్లిలోని ధనోర(బి), సమ్మక్క ఎక్స్ రోడ్, ఏమైకుంట, ఉట్నూర్ లోని పులిమడుగు, పెర్కగూడ, శ్యాంపూర్ లను గుర్తించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో జిల్లా పోలీసులు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు.

# పేటలో వైభవంగా శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి రథోత్సవం

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిః** ఆషాఢ మాస ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేట కేంద్రంలోని శ్రీ రుక్మిణి విఠలేశ్వర ఆలయ రథోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథాన్ని రంగు రంగుల పూలతో, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. రథంపై రుక్మిణి, విఠలేశ్వర విగ్రహాలను ఉంచి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. విఠలేశ్వర స్వామి ఆలయం నుండి రథోత్సవం ప్రారంభమై పుర వీధుల గుండా ఊరేగింపుగా వెళుతూ భక్తులు భజన కీర్తనలతో భజన చేసుకుంటూ భక్తి గీతాలు పాడుతూ, రథాన్ని లాగుతూ రథోత్సవం నిర్వహించారు . రథోత్సవానికి భక్తులు, యువకులు మహిళలు రథంపై ఊరేగుతున్న శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి వారికి మంగళ హారతులతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఆలయ



కమిటీ బాధ్యులు ,భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు......

# సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 9** పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని జిల్లా సిఐటియు నాయకులు సత్యం , డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కౌడిపల్లి లో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అనుబంధ సంఘాలు అంగన్వాడి, ఆశ వర్కర్ల భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సత్యం, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టు బడి దారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని అన్నారు. అలాగే పది గంటల పని, 282 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని ,29 కార్మిక



చట్టాలను యధావిధిగా కొనసాగించాలన్నారు. అదేవిధంగా కార్మికులకు ఈఎస్ఐ ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఫిక్స్ వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసం ఈఎస్ఐను బలహీన దాసు. అంగన్వాడి రైలాపూర్ సెక్టర్ లీడర్ విజయ లక్ష్మి, కౌడిపల్లి సెక్టార్ లీడర్ సుమిత్ర మండల పరిధి అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి , జూలై 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను సంగారెడ్డి పట్టణంలో వైయస్సార్ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ కార్యవర్గ అధ్యక్షులు ప్రభు గౌడ్ సంగారెడ్డి మాజీ సి డి సి చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుగౌడు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మర్చిపోలేని నాయకుడని, గతంలో భూస్థాపితమైన కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి తెచ్చిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దక్కుతుందన్నారు . అప్పట్లో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అవినీతి పాలనను అంతమొందించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దే అన్నారు . ఎర్రటి మండు ఎండలో సుమారు 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేసి జనాల సాధక బాధకాలు తెలుసుకున్న నిజమైన నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్ మరియు ఆరోగ్యశ్రీని విద్యార్థులకు ఉన్నత విద్య కొరకై ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి సామాన్య జనాల గుండెలలో శాశ్వతంగా నిలిచిపోయిన మహా నాయకుడని గుర్తు చేశారు అలాగే ప్రతి ఇంటికి గవర్నమెంట్ పథకాన్ని లబ్ది పొందేలా చేసి నాయకుడు మరియు సామాన్య జనాలు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లేలా 108 నంబర్తో సేవలందించిన ఘనత రాజశేఖర్ రెడ్డి దే అన్నారు. అనంతరం ఆయన సంఘ నాయకులతో కలిసి





ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డి కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ కార్యదర్శులు సుధాకర్ గౌడ్ కొండలు సుదర్శన్ గౌడ్ సభ్యులు గౌలి ఈశ్వర్ పాండురంగ శ్రీశైలం రవీందర్ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగరాణి మానస మంజుల నిర్మల మరియు ప్రవీణ్ కుమార్ అండ్ యాకూబ్బాయ్ మెఫీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట లో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిః**





అ భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. పేట మండల ఏబీవీపీ కన్వీనర్ దినేష్ పాటిల్ ఏబీవీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు.. ఏబీవీపీ నిరంతరం విద్యార్థుల సమస్యల కోసం.. జాతీయ వాద సిద్ధాంతాల కోసం పనిచేస్తుందన్నారు.. విద్యార్థులు దేశభక్తి క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యంగా ఏబీవీపీ పని చేస్తుందన్నారు. 1949 సంవత్సరంలో జూలై 9వ తేదీన ఢిల్లీలో ఏబీవీపీ విద్యార్థి సంస్థను ప్రారంభించడం జరిగిందని వివరించారు.. విద్యా సమస్యలపై నే కాకుండా.. దేశంలోని పలు సమస్యలపై.. దేశం కోసం ధర్మం కోసం నిరంతరం ఏబీవీపీ కృషి చేస్తుందని వివరించారు.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని భవిష్యత్తులో ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల లెక్చరర్లు అనంత రాజ్ శర్మ.. రాజు మల్లేశం.. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సత్య కుమార్.. కాశీరాం.. భాస్కర్.. బీరప్ప.. మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ఆర్ఎస్ఎస్ బాధ్యులు రవివర్మ సీతారామారావు దేశ్పాండే సతీష్ గౌడ్.. ఆయా పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# విద్యా ప్రమాణాలు మెరుగుపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి )09 జూలై :** విద్యా పర్యవేక్షణను బలోపేతం చేయడానికి , నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి సంబంధిత ఎంఈఓ లకు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. బుధవారం మెదక్ డైట్ కళాశాలలో ప్రాథమిక, ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలు మెరుగుకై సంబంధిత ఎంఈఓ లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో ఎఫ్ ఎల్ ఎన్ మానిటరింగ్ సమావేశం, ఉపాధ్యాయుల పని సర్దుబాటు అవగాహన సదస్సుకు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కీలకంగా ఉంటుందన్నారు. ప్రాథమిక, ఉన్నత స్థాయిలో ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి సూచనలు సలహాలు అందించాలన్నారు. పని సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీ



... పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి , జూలై 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** పంట మార్పిడిని ప్రోత్సహిస్తూ, మూడు రెట్లు అధిక దిగుబడి కలిగించే బహువార్షిక వాణిజ్య పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం రాయితీ కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు . బుధవారం సంగారెడ్డి జిల్లా , జహీరాబాద్ మండలం, గోవిందపూర్ గ్రామంలోని రైతు నాగిశెట్టి రాథోడ్ పొలంలో జిల్లా ఉద్యానశాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం పి. ప్రావీణ్య హాజరై మొక్కలను నాటారు . ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ... ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీతో మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తోందని తెలిపారు .అంతేగాక, మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర పంటల సాగుకు గాను ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ.4200 ప్రోత్సాహకంగా అందిస్తోందని తెలిపారు . రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతోపాటు, మొక్కలు పెరిగే కాలంలో ఖర్చులను తక్కువ చేస్తుందని అన్నారు . ఈ సంవత్సరం సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ విస్తరణకు 3750 ఎకరాల లక్ష్యం ప్రభుత్వం నిర్దేశించిందని, ఇప్పటికే జూన్ నెలలో 200 ఎకరాల్లో మొక్కల నాటుదల పూర్తి అయిందని జిల్లా అధికారులు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు తగిన వాతావరణం, రైతులు పంట మార్పిడికి స్పందించి ఆయిల్ పామ్ పంటను స్వీకరిస్తే, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి పి. సోమేశ్వరరావు, ఆర్డీవో రామిరెడ్డి, ఉద్యాన అధికారి పండరి, తహసీల్దార్ దశరథ్ , గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు కొండలరావు, వెంకటేశ్వర్లు, డ్రిప్ కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర చొరవతో మంచినీటి కష్టాలు దూరం

-అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్



**అందోల్, జూలై09, (ప్రజా జ్యోతి):** మంత్రి దామోదర చొరవతో మండల పరిధిలోని కన్సాన్ పల్లిలో వేయించిన బోర్లకు మోటార్లు బిగించడంతో గ్రామంలోని పలు వాడల్లో మంచినీటి కష్టాలు దూరమైనట్లే అని అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ అన్నారు. ఇటీవల గ్రామంలో మంత్రి చొరవతో వేయించిన బోర్లకు బుధవారం మోటర్లు బిగించారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న నీటి ఎద్దడిని మంత్రిగారి దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన ఫలితంగా మన గ్రామంలో రెండు బోర్లు వేయించడం జరిగిందని, వాటిల్లో ఈరోజు మోటార్లు బిగించడం జరిగిందని అన్నారు. గ్రామంలోని పలు వాడలో నెలకొని ఉన్న నీటి సమస్య దాదాపు తీరినట్లే అని, వేసవికాలంలో ఏర్పడే మంచినీటి సమస్యను అధిగమించేందుకు త్వరలో మినీ ట్యాంకుల నిర్మాణం చేపడతామని అన్నారు. మన గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు మంత్రిగారు ప్రత్యేక చొరవ చూపిస్తారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణ, గ్రామ కార్యదర్శి నాగరాజు, చంద్రయ్య, రమేశ్, మహేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



**- సిఐ రేణుక టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని బొడ్మట్ పల్లి చౌరస్తాలో బుధవారం వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రేణుక మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు పొందిన తర్వాతే వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా నడపరాదన్నారు. ప్రైవేటు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. వాహనదారుల వద్ద ప్రతి ఒక్క వాహన పత్రాలు ఉండాలన్నారు. రోడ్డు నిబంధనలు ఎవరు అతిక్రమించినా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో హెడ్ కానిస్టేబుల్ దేవదాస్, సిబ్బంది కృష్ణ, రాజేందర్, మురళి తదితరులు ఉన్నారు.

## దేశవ్యాప్త కార్మికుల సమ్మెను ధిక్కరించిన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి...


- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి



**మనోహరాబాద్, జూలై 09 ( ప్రజా జ్యోతి)** దేశవ్యాప్త కార్మికుల సమ్మె దిక్కరించి మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ మండల పరిధిలో యధావిధిగా కార్మికులతో పని చేయించుకున్న శ్రమలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా ఈఎస్ఐ పిఎఫ్ ఎలాంటి సేఫ్టీ లు లేకుండా కార్మికులతో పనిచేయుచుకుంటున్న పరిశ్రమలతో పాటు వివిధ రంగాలో సంస్థలపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బుధవారం, జరిగిన దేశవ్యాప్త కార్మికుల సమ్మెను ధిక్కరించిన వారిపై చర్యలు చేపట్టకపోతే మరో సమ్మెతో ముందుకొస్తామని జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, హెచ్చరించారు. బుధవారం, దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా పనిచేసిన పరిశ్రమలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి , జూలై 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** జహీరాబాద్‌లో ఏర్పాటవుతున్న నిమ్జ్ కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, ఆర్డీవో రామిరెడ్డి, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ... నిమ్జ్ ప్రాజెక్టు ఫేస్-1కు అవసరమైన భూమి సేకరించాల్సి ఉందని దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ ఇంకా పూర్తికాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో సన్నిహితంగా చర్చించి సమస్యలను పరిష్కరించి భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు . భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సమగ్ర విద్య , శ్రేయస్సు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.




కేజీబీవీ బాలికల పాఠశాల ను( మైనారిటీ) ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా .సంగారెడ్డి , జూలై 9 , ప్రజా జ్యోతి న్యూస్** ప్రతినిధి జహీరాబాద్ మండల , హెూతి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ( మైనారిటీ ) , జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు .ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు . అనంతరం క్లాస్ రూములను పరిశీలించిన కల్లెక్టర్ , విద్యార్థులతో మాట్లాడారు ,పాఠ్య పుస్తకాలు , ఏకరూప దుస్తులు అందరికి అందాయా అని అడిగి తెలుసు కున్నారు . విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు నూతన శైలి బోధనా పద్ధతులు పాటించాలంటూ ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా గణిత శాస్త్రం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టుల్లో పిల్లలకు ఆత్మవిశ్వాసం పెంపొందించేలా బోధన జరగాలనిఅన్నారు , పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన సదుపాయాలపై కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని తనిఖీ చేసి, అక్కడ శుభ్రత పరిస్థితులు, భోజన పదార్థాల నాణ్యతను పరిశీలించారు . ప్రత్యేకంగా మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలసి భోజనం చేశారు. భోజన రుచి, నాణ్యత, వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు . కలెక్టర్, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు . ఆపై స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ , నిత్యవసర సామాగ్రి నిల్వలు, నిల్వ విధానాలపై అధికారుల పలు సూచనలు చేశారు .అన్నివస్తువులు సక్రమంగా నిల్వ చేయాలనీ, ఉపయోగించిన పదార్థాలపై స్పష్టమైన రికార్డులు ఉండాలన్నారు. ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు . ఈకార్యక్రమంలో ఆర్ డి ఓ రాంరెడ్డి , తహసీల్దార్ దశరథ్ , పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు .

# ఊరు గొప్ప పేరు దిబ్బ పేట పట్టణం పరిస్థితి





**ప్రజా జ్యోతి రామాయంపేట 10,,,,** 50 సంవత్సరాల పేరొందిన పట్టణం రామాయంపేట నియోజకవర్గంగా ఎందరో పేరెందిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించిన దీని పరిస్థితి మారలేదు స్థానిక నాయకుల చిత్తశుద్ధి లోపించడం పట్టణం బాగు కోసం తమ స్వార్థపరత తమ పనులు తాము సాధించుకొని గడ్డనపడ్డారని ప్రజలు అంటున్నారు రామాయంపేట పట్టణంలో ఏ మూల చూసిన రహదారుల వైఫల్యం మురుగునీరు వర్షపు నీరు బయటకు పంపే ప్రణాళిక శాశ్వతమైన పరిష్కారం లేకపోవడం విచారకరమని ప్రజలు అంటున్నారు రామాయంపేట మెయిన్ గాంధీకి పోయే రోడ్లో మొగులను సాబ్ బంగ్లా నట్ట రోడ్డులో వాన పడితే మోడీ నుండి తనుకొని రావడం మోకాల్లోతు నీరు చేరుకోవడం ఎన్నోసార్లు వార్తలు వచ్చినా స్పందించని కార్యవర్గాలు ఉండడం విచారకరం ఈరోజు కురిసిన ఎక్కడ చెరువులోకి జానెడు నీరు రాలేదు కానీ రామాయంపేట పట్టణంలోని ప్రతి మలుపు రోడ్లలో నిలిచి ఉండి పాదచారులకు ద్విచక్ర వాహనదారులకు కారులకు తీవ్ర ఇబ్బందులు ఇక డబుల్ బెడ్ రూమ్ ప్రజలకైతే వారి బాధ వర్ణనాతీతం అరణ్య రోదనగా మారిపోయింది దేవుడు కరుణించిన పూజారి అడ్డుపడ్డట్టు



వెంకటేశ్వర కాలనీ నుండి అమాలి కాలనీ వరకు గుంతల రోడ్డు అక్కడి నుంచి డబుల్ బెడ్ రూమ్ వరకు లైట్లు లేవు కనీసం అమాలి కాలనీ చివరన ఉన్న రెండు స్తంభాలకు నెల రోజుల నుంచి కూడా లైట్లు వేయకపోవడం విన్నవించిన పట్టించుకోని సిబ్బంది వాన నీటికి చీకట్లో ప్రజలు చాలామంది పాదచారులుగా డబుల్ బెడ్ రూమ్ కు చేరుకోవాల్సి ఉండగా ఆనుకుని ఉన్న పొలాలు చెట్లు పొదల మధ్య పాములు వీర విహారం ఇంతకుముందు కొండచిలువ దారి కాచిన సంఘటన అందరికీ తెలిసిన దుర్భేద్యమైన దారిలో భయం భయంగా కాల్ మీ వాసులు తమ ఇళ్లకు చేరుకుంటున్నారు ఎమ్మెల్యే చొరవతో సాంక్షన్ అయిన కొద్ది మట్టి పోసి పనులు మొదలుపెట్టిన ఎందుకో ఏమో హఠాత్తుగా పనులు ఆగిపోయి డబుల్ బెడ్ రూమ్ ప్రజల రోడ్ కష్టాలు ఇప్పట్లో తీరేటట్లు లేవని ప్రమాదాలను దాటుకుంటూ జీవితం గడపా వలసి వస్తుందని అంటున్నారు ఇప్పటికైనా చిత్తశుద్ధి చూయించి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు మున్సిపల్ కార్యవర్గం చర్యలు తీసుకోకుంటే ఇబ్బందులతో పాటు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని అంటున్నారు

## కార్మికుల జోలికొస్తే ప్రభుత్వాల పతనం తప్పదు

-కార్మికులను నష్టపరిచే లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయండి
-కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలి
-సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్
-దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా జోగిపేటలో భారీ ర్యాలీ



**అందోలు, జూలై09, (ప్రజా జ్యోతి):** కార్మికుల జోలికొస్తే ప్రభుత్వాల పతనం తప్పదని, కార్మికులకు నష్టం కలిగించే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అందోల్ డివిజన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యాడ్ నుంచి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని, కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని కోరారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పని గంటల జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డివిరుస్తుందనీ, రైతంగానికి పంటకు గిట్టుబాటు ధర చెల్లించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్, రాములు, కృష్ణ, నరేందర్, శివ, సురేష్, పెంటయ్య, పద్మ, శేఖమ్మ, కంపెనీ కార్మికులు, అంగన్వాడీల ఆయాలు, ఆశ వర్కర్లు తదితలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లెటర్ పంపిణీ




నంగునూరు (ప్రజాజ్యోతి)మండలం లోని మైసంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లెటర్ లు ఎంపీడీఓ. లక్ష్మప్ప స్పెషల్ ఆఫీసర్ జక్కుల రాజు, పంచాయతీ సెక్రటరీ నాగరాజు, ముత్యాల యాదగిరి, జిల్లా కన్వీనర్ సెల్, ఇందిరమ్మ కమిటీ సభ్యుల అధ్యక్షతన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ రాజు సతీష్ శేఖర్ రాజు రాజు, యాదగిరి పాల్గొన్నారు

# పరుగుతోనే జీవితం మెరుగు

టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఈ నెల 27 న నిర్వహించబోయే మూడవ ఎడిషన్ హాఫ్ మారథాన్ రన్ గోడపత్రిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాఫ్ మారతాన్ రన్ కు జర్నలిస్టుల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు అందరికీ ఆరోగ్యం పంచడమే లక్ష్యంగా ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు చేస్తున్న సిద్దిపేట అసోసియేషన్ సభ్యులకు మా సహకారం ఉంటుందని అన్నారు. ఇప్పటికే హాఫ్ మారతాన్ డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఆసక్తి గల అభ్యర్థులు ప్రతినిత్యం వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నవారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. జర్నలిస్టులు అందరూ కూడా ఈ రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు సిద్దిపేట ఆఫ్ మారథాన్ రన్ సిద్దిపేట పట్టణ అందాలను ప్రపంచానికి పరిచయం చేసేదిగా ఉంటుందని అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారతాన్ పరుగు తెలియజేయుటకు ,ప్రోత్సాహపరిచేందుకే హాఫ్ మారథాన్ రన్ నిర్వహిస్తున్నారని




అన్నారు ఇది గ్రామీణ క్రీడాకారులకు గొప్ప అవకాశం అన్నారు. 25 ఈ లింక్ ద్వారా అదరు రిజిష్టర్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పాతర్ల వెంకటేశ్వర్లు, రఘు, సంజీవరెడ్డి, మైసారెడ్డి, రంగధాం పల్లి శ్రీనివాస్ మజ్జు ,రాజు, వెంకటేశ రామ్ రెడ్డి, సాయి, ఇంద్ర శేఖర్, చారి, పర్సరాములు సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు రాజు, నారాయణరెడ్డి అశోక్ జీవన్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, చారి పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎస్సై రఘుపతికి ఘన సన్మానం

**రాయపోల్ జులై 09 ప్రజా జ్యోతి.** రాయపోల్ మండల ఎస్సైగా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న విక్కుర్తి రఘుపతికి బుధవారం పోలీస్ స్టేషన్లో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి. వివిధ పార్టీల నాయకులు తిమ్మక్కపల్లి స్వామి గౌడ్. సతీష్ గౌడ్. స్వామి గౌడ్. తప్పెట సుధాకర్. సత్తుగారి కృష్ణారెడ్డి. మహమ్మద్ సాజిద్ తదితరులు ఎస్సై రఘుపతికి వీడ్కోలు పలుకుతూ ఘన సన్మానం చేశారు. రాయపోల్ ఎస్సైగా విధులు నిర్వహించి ప్రజల ప్రశంసలు పొందిన ఎస్సై రఘుపతి రాయపోల్ నుంచి బదిలీపై వెళ్లడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న రఘుపతి మాట్లాడుతూ తాను ఎస్ఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మండల ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. బదిలీలు సహజమని ఎక్కడికి వెళ్ళినా ప్రజల హృదయాలను గెలుచుకోవాలని ఆయన అన్నారు. ఎస్సైగా విధులు నిర్వహించిన తనకు అన్ని




రాజకీయ పార్టీల నాయకులు. యువజన సంఘాల సభ్యులు. మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు. ఆయా గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలి

కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మరాఠీ కృష్ణమూర్తి



**జగదేవపూర్ : జూలై 09(ప్రజాజ్యోతి)** నాలుగు లేబర్ కోడ్లు బిల్లులు వెంటనే రద్దు చేయాలని కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలని, 10 గంటల పని విధానం జీవోలు రద్దుచేసి ఎనిమిది గంటల పని అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ నిర్మల మేడంకు వినతి పత్రం సమర్పించి అనంతరం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలని 10 గంటల పని విధానం జీవోలు రద్దుచేసి 8 గంటల పని విధానం అమలపరచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాలరాస్తున్నందున దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మికులకు నష్టపరిచే హమాలి, విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు, విద్యుత్ మీటర్లు రీడర్లు, కాంటాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరారు. హమాలి కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలి అన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ పి ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కంపెనీలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు యాదగిరి, లోకుల నర్సింలు, కనకమ్మ, మధ్యాహ్న భోజనం కార్మికురాలు కనకమ్మ, లక్ష్మి, బిక్షపతి, కిష్టమ్మ గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖంబరి మాతగా... దివ్యదర్శనమిచ్చిన శ్రీ విద్యాధరి అమ్మవారు

అత్యంత వైభవంగా మూలా నక్షత్ర విశేష పూజలు



కరువు, కాటకాదుల నుండి గట్టెక్కించిన శాఖంబరి అమ్మవారు ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరగగా, శాఖంబరి అవతారంలో శ్రీ విద్యాధరి అమ్మవారు భక్తులకు దివ్యదర్శన కల్పించారు. బుధవారం తెల్లవారు జామున వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి అంకురార్పణ చేయగా, అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, శాఖంబరి మాతగా అలంకరణ, లక్ష పుష్పార్చన, చండీ హెూమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అయితే పురాతన కాలంలో రాక్షసుల అకృత్యాలకు క్షామం, కరువు, కాటకాదులు తీవ్రరూపం దాల్చగా, వాటి నుండి దేవతలు, ప్రజలను రక్షించడానికి సకల కళా స్వరూపిణి అమ్మవారు శాఖాంబరి మాతగా అవతారం ఎత్తినట్లు స్పష్టం చేశారు. తద్వారా అమ్మవారు పండ్లు, ఫలాలు, ఆహారం అందించి ఆకలితీర్చినట్లు తెలిపారు. అయితే ఈ పర్వదిన సందర్భంగా శక్తిపీఠాలతోపాటు ప్రధాన ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహిస్తారని చెప్పారు. ముఖ్యంగా శాఖంబరి అవతారం దుర్గాదేవి ప్రతిరూపంగా పురాణాలు బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి యేటా శ్రీ విద్యాధరి క్షేత్రంలో మూల నక్షత్ర మహెూత్సవం సందర్భంగా శాఖంబరి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు...

మొక్కలు నాటిన చైర్మన్ రవీందర్ గుప్త



వన మహెూత్సవంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు బుధవారం ప్రసిద్ధ నాచగిరి క్షేత్రం వద్ద ఆలయ పాలకమండలి చైర్మన్ రవీందర్ గుప్త, ధర్మకర్తలు మొక్కలు నాటారు. మొదటగా పాలక మండలి సభ్యులు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, పాలక మండలి సభ్యులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, దేశపతి ఉషశ్రీ రాజశేఖర శర్మ, తిరుమల రావు, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, జగన్నాథచార్యులు, సిబ్బంది సుధాకర్, పాండు, నరేందర్, అర్చకులు గోపాల కృష్ణ శర్మ, హరి ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏబీవీపీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిద్దిపేట పట్టణం లోని వీర సావర్కర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమానికి.రాష్ట్ర కన్వీనర్ సుర్వి మణికంఠ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని,దేశంలో జాతీయ భావాలు విద్యార్థుల్లో నింపాలని మరియు అలాగే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని అన్నారు.జులై 9 1949 ఢిల్లీ యూనివర్సిటీలో నలుగురు విద్యార్థులు మరియు ప్రొఫెసర్ తో ప్రారంభమైన విద్యార్థి సంఘం ఈరోజుతో 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుంది.జాతీయ జెండా కోసం ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని వారు అన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిలభారతీయ విద్యార్థి అన్నారు.తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని మరియు అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్నీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని అన్నారు.వివేకానందుని మాట ఏబీవీపీ బాట మన ఉద్దేశంతో



విద్యార్థులని సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అనిఅన్నారు.విద్యార్థులందరికీ వారు 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే స్వామి వివేకానంద అంబేద్కర్ భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తుంది అన్నారు,ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ ఎల్లప్పుడు పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్, అగ్రివిసన్ కన్వీనర్ మానస, నగర కార్యదర్శి పరశు రాం, జోనల్ ఇన్చార్జులు భాను,అనిష్, నగర ఉపాధ్యక్షులు వసంత్ లోకేష్, సంయుక్త కార్యదర్శులు ధర్మతేజ, వివేక్,శ్రీనివాస్. కార్యవర్గ సభ్యులు రోహిత్, ఉదయ్,భాను మధు,చరణ్,తేజ,మనిచరణ్ పూర్వ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడాల రాములు



**దౌల్తాబాద్,జూలై 9 ప్రజా జ్యోతి:** ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడాల రాములు అన్నారు.బుధవారం మహిళా సమైక్య కార్యాలయంలో ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడాల రాములు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందని, స్వయం ఉపాధి, బ్యాంకు లింకేజీ రుణాలు,వడ్డీ లేని రాయితీ రుణాలు,ఆర్టీసీ బస్సుల కోసం పెట్టుబడి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మతు చేయడంతో పాటు పలు కార్యక్రమాలు మహిళల ద్వారానే చేపడుతుందన్నారు.ఈ అవకాశాలు వినియోగించుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు తదితరులన్నారు.

# పూలు చల్లుతూ..వీడ్కోలు పలుకుతూ

- ఎస్ఐ చంద్రమోహన్ సేవలు అమోఘం

**జగదేవపూర్: జూలై 09(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ పోలీస్ స్టేషన్ లో రెండు సంవత్సరాల పాటు ఎస్ఐగా విధులు నిర్వహించిన చంద్రమోహన్ బదిలీలో భాగంగా సిద్దిపేటకు వెళ్లారు. ఈ క్రమంలో బుధవారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ చంద్రమోహన్ కు తోటి పోలీస్ సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. శాలువాతో సత్కరించి పువ్వులు జల్లుతూ ఘనంగా వీడ్కోలు తెలిపారు. తోటి సిబ్బంది ప్రేమాభిమానికి ఎస్ఐ చంద్రమోహన్ ఫిదా అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ చేసిన సేవలను గుర్తుచేసుకొని కొనియాడారు. ఉద్యోగస్తులకు బదిలీలు సహజమేనని ఎక్కడికి వెళ్ళినా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రమణారెడ్డి, సిబ్బంది



సత్యం, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్, లింగం, మహేష్ తదితరులున్నారు.

## నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన

టి. వివేక్



**నంగునూరు( ప్రజా జ్యోతి)** రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ టి. వివేక్, పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలిసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలకు వెళ్ళేటట్లు షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు

## ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**రాయపోల్ జూలై 9 ప్రజా జ్యోతి** రాయపోల్ మండల లోని అన్ని గ్రామాలలో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం కిషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు సోలార్ విద్యుత్ ప్లాంట్ పెట్రోల్ పంపులు మహిళా శక్తి క్యాంటీన్లు మొదలగు వాటి గురించి మహిళలకు వివరించారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు కిష్టయ్య, రాజేశ్వరరావు, ప్రవీణ్ రవీందర్, రోజా, వివో ఏలు గ్రామ సంఘం అధ్యక్షురాలు, మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు

**జగదేవపూర్ : జూలై 09(ప్రజాజ్యోతి)**మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తిగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు పేర్కొన్నారు. బుధవారం తిగుల్ గ్రామంలో మహిళా మండలి సమాఖ్య భవనంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ముందుగా బోనాలు చేసి బతుకమ్మకతో మహిళ సంఘం సభ్యులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు మహిళా భవనాలు, క్యాంటీన్లు, మహిళాశక్తి బజార్లు, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు మరియు స్వయం ఉపాధి కల్పించేందుకు మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్లు,మొబైల్ షాప్ లు, ఫిష్ రీటెయిల్స్ సెంటర్లు చెందేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. అదేవిధంగా మహిళా సంఘాలకు పెద్దపీట వేయిస్తుందన్నారు. గ్రామ సంఘం ఇందులో భాగంగా సంఘాలు ఎప్పుడు మొదలు అయ్యాయి, సంఘాల యొక్క కార్యక్రమాలు ఎంటి సంఘాలు ఏ విధంగా



నిర్వహించుకోవాలి, సంఘాల కట్టుబాట్లు, సంఘాల నుండి వచ్చే లాభాలు, సంఘంలో ఉండడం వల్ల లాభాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కూడా మహిళ సంఘాల నుండి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు దయానంద్ రెడ్డి, పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, కార్యదర్శి నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనసూయ, గోపికళ, సిఏలు కుదుదుల రేణుక, కొట్టాల కల్పన, కుదుదుల రజిత, గ్రామ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలి

విద్యారంగ పటిష్టతకు చర్యలు చేపట్టాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్ కిరణ్

**జగదేవపూర్: జూలై 09(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) జిల్లా అధ్యక్షులు వలిహమ్మద్ కోరారు. సంఘం సభ్యత్వ నమోదులో భాగంగా ఆయన ప్రతినిధులతో కలిసి బుధవారం జగదేవపూర్ మండలంలోని, అనంతసాగర్, తిమ్మాపురం, వట్టిపల్లి, చాట్లపల్లి, పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సభ్యత్వకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వలి అహ్మద్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన బడిబాట, టీఎస్ యూటీఎఫ్ చేపట్టిన ఎన్రోల్మెంట్ ప్రచారజాత ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా విద్యార్థుల నమోదు జరిగిందన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్వేల్ వెంకట కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ప్రీప్రైమరీ తరగతుల



నిర్వహణ, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యవేక్షణాధికారులు డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవోల ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేసి పటిష్టమైన తనిఖీ యంత్రం గాని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ వలీ అహ్మద్ , రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్వేల్ వెంకట్ కార్యదర్శి చేర్యాల రామచంద్రం, మండల నాయకులు టి.శ్రీనివాస్, పరశురాములు, శ్రీశైలం, కృష్ణకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శం.. అంగడికిష్టాపూర్ పాఠశాల

ఎడ్యుకేట్ అండ్ ఎన్రిచ్ ఫౌండేషన్ సౌజన్యంతో ప్రాథమికోన్నత పాఠశాల అంగడికిష్టాపూర్ కు స్పోర్ట్స్ యూనిఫామ్ వితరణ

ఈ పాఠశాల నాకు బాగా నచ్చింది:

ఎడ్యుకేట్ అండ్ ఎన్రిచ్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రతీక్ షీలా..



**మర్కూక్ జులై 09(ప్రజాజ్యోతి )** ఎడ్యుకేట్ అండ్ ఎన్రిచ్ ఫౌండేషన్ సౌజన్యంతో మర్కుక్ మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 241 మంది విద్యార్థులకు రెండు జతల స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేశారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ బాలకిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎడ్యుకేట్ అండ్ ఎన్రిచ్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రతీక్ షీలా వారి తల్లిదండ్రులు డా.రమేష్ షీలా డా. సుచీదారా కోఆర్డినేటర్ మధుషీలా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్య ఒక్కటే మనిషి జీవితాన్ని మార్చగలదని విద్యార్థులు తమ శక్తి వంచన లేకుండా చదువుకోవాలని చదువు తప్ప మరేది మన దగ్గరికి దరిచేరకూడదని ప్రాథమిక స్థాయి నుంచే మంచి అలవాట్లు అలవార్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ కి ఏమాత్రం తీసిపోకుండా ఖండంతరాలలోని దేశాలు వాటి రాజధానులు వాటి కరెన్సీని చెప్పడం అభినందనీయమని మా ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం కూడా ఇలాంటి పాఠశాలలను బలోపేతం చేయడం కోసమేనని భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా పాఠశాలను మా ఫౌండేషన్ నుండి దత్తత తీసుకుంటున్నానని ప్రకటించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు కూడా అద్భుతంగా ఉన్నాయని వారికి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు మండల విద్యాధికారులు వెంకట రాములు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి ఉపాధ్యాయులు సంతోషిమాత హరిక రామకృష్ణారెడ్డి చిన్నికృష్ణ ఎస్ఎంసి చైర్మన్ బాల్రెడ్డి వైస్ చైర్మన్ కనకయ్య అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగమణి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతక్క జన్మదిన వేడుకలు



**దౌల్తాబాద్,జూలై 9 (ప్రజా జ్యోతి:** మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమాఖ్య భవనంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీతక్క ప్రజా జీవితంలో మంచి పనులను కొనసాగించడానికి వీలుగా దేవుడు శక్తిని,మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని మహిళలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు, సీసీలు, సీఏలు తదితరులున్నారు.

## నేను ఒకప్పుడు టీచర్ నే..పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాలి

జిల్లా కలెక్టర్ హైమావతి

తొగుటలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

నాణ్యత ప్రమాణాలు పాటించాలి



విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఉపాధ్యాయులపై ఆగ్రహం

**తొగుట జూలై09 (ప్రజా జ్యోతి):** నేను ఒకప్పుడు టీచర్ నే విద్యార్థులను సొంత పిల్లగా భావించి విద్యాబుద్ధులు నేర్పాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కే. హేమావతి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తొగుట మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ను మరియు నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కంకర, ఇసుక, రాడ్ అన్ని సమపాళ్లలో కలిపి పది కాలాలపాటు మన్నికగా ఉండేలా ఇళ్ల నిర్మాణాలను దగ్గర ఉండి కట్టించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇదేనా మెనూ..! అనంతరం తొగుట జడ్పీ హైస్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం కాకుండా ఒక కూర మరియు గుడ్డు మాత్రమే ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసి వివరాలను డీఈఓ కు పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచికరంగా ఉందా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రోజువారి మెనూ ను మధ్యాహ్న భోజనం కోసం రూపొందించిందని నేను మళ్ళీ వస్తానని మెనూ ప్రకారం భోజనం లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. అలాగే నేను ఒకప్పుడు టీచర్ నే అని విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పి భావి వి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట తాసిల్దార్ శ్రీకాంత్, ఎంఈఓ నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ది రైతు సంక్షేమ ప్రభుత్వమే

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్దిపేట (ప్రజా జ్యోతి)** ఎవరి ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి కృషి చేశామో వివరించేందుకు దమ్ముంటే కేసీఆర్ కేటీఆర్ లు అసెంబ్లీ కి రావాలి అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని రైతుల సంక్షేమం జరిగిందని ఆ విషయాన్ని ప్రజల ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు అని అన్నారు. దానిని సవాల్ గా స్వీకరించిన కేటీఆర్ దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు సిద్ధంగా ఉండాలి అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు దమ్ముంటే అసెంబ్లీ పెట్టాలని స్పీకర్ గారికి లేఖ రాయాలి అని అన్నారు. అసెంబ్లీ పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అన్నారు. అంతేతప్ప పది సంవత్సరాలు మంత్రిగా ఉన్న కల్వకుంట్ల తారక రామారావు గల్లీ లీడర్ గా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. అసెంబ్లీకి రమ్మంటే సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కూర్చొని కల్లు తాగిన కోతి లాగా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలు అధికారం ఇస్తే అవినీతి అక్రమాలు నిరుద్యోగుల పరీక్ష పత్రాలు అమ్ముకున్న మీ పాపాలు దగ్గర పడడంతోనే ప్రతిపక్షంలో ప్రజలు కూర్చోబెట్టారు అని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు అని అన్నారు. ఆ పాపం ఊరికే పోదు అని మీరు తిన్న నయా పైసా తో సహా కక్కిస్తాము అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మరిచిపోయారు అని ఇంకా మేము ఉన్నాము అనే రీతిలో తమ ఉనికి కాపాడుకునేందుకు చిల్లరగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. మీరు ఎన్ని నాటకాలు చేసినా కూడా ప్రజలు మిమ్మల్ని నమ్మే స్థితిలో లేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ స్టేట్ మైనార్టీ కార్యదర్శి హర్షద్. మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం పాల్గొన్నారు

# కార్మిక,ప్రజా సమస్యలు పరిష్కరించాలి

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగ భారీ కార్మిక,ప్రజా ప్రదర్శన



**హుస్నాబాద్, జూలై 09 (ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి,ప్రజలపై భారాలు మోపుతూ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్ అన్నారు. దేశ వ్యాపితంగా కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో సీఐటీయూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లె చెట్టు చౌరస్తా మీద బస్టాండ్ వరకు జరిగింది. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తుందన్నారు. కనీస వేతనాల అమలు కాకుండా పని గంటలు పెంచిన కార్మికుల శ్రమలను దోచుకునేందుకు వీలుగా పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక కోడలను తీసుకువచ్చే కార్మిక వర్గాకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం చేశారు. ఈ కార్మిక కోడ్ లను రాష్ట్రాలలో వాళ్ల వీలు కనుగుణంగా అమలు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని దాంట్లో భాగంగానే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పని 8 నుండి 10 గంటలకు పెంచుతూ జీవోను జారీ చేసిందని అన్నారు. కార్మికుల శ్రమనుద్దోచుకునే కార్మికకోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని, సంఘటిత సంఘటిత కార్మికులకు 26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో వాటాల విక్రయం విదేశీ ప్రత్యక్ష పెట్టబడులను వెంటనే ఆపాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని కోరారు. మున్సిపల్, ఆశ అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్మికులు సేమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టర్ ఉద్యోగులు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి కనీస మద్దతు ధర కనిపించాలని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను ఉసంహరించుకోవాలని, ఉపాధి హామీ చట్టాన్ని కూలీలకు దూరం చేసే విధానాలను ఉసంవరించుకొని కూలీలకు రెండు వందల రోజులు పని కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీలు, వ్యవసాయ కార్మికులు, రైతులు, కల్లుగీత కార్మికులు, తదితర రంగాల కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు గూగులోతు శివరాజ్, నాయకులు రాజు, విక్రమ్, సతీష్, నాయకులు శ్రీకాంత్, సాయిలు, నాగేందర్, రాజయ్య, కొమురయ్య, సంపత్, వెన్నెల,విమల, స్వప్న, స్వరూప, లత, రేణుక, ప్రశాంత, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ.9,78,872



**జగదేవపూర్: జూలై 09(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ హుండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. అమ్మవారికి భక్తులు వివిధ కనుకల రూపంలో హుండీ లో డబ్బులు వేసి ముడుపులు చెల్లించుకున్నారు. అమ్మవారికి 89 రోజులకు గాను రూ.9,78,872 నగదుతో పాటు 057.8గ్రాముల బంగారం, 2కేజీల 905గ్రాముల వెండి ఆభరణాలు హుండీ ద్వారా ఆదాయం సమకురినట్లు దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ఆలయ ఈవో రవి కుమార్ లు తెలిపారు . అమ్మవారికి కానుకలు రూపంలో వచ్చిన ఆదాయంను అమ్మవారి ఆలయ ఖాతాలో జమ చెయనున్నట్లు తెలిపారు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత రమేశ్, డైరెక్టర్ చెక్కల నరేశ్, మాజీ చైర్మన్ లక్ష్మి నర్సింహా రెడ్డి,ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య, హరిబాబు,పోలీస్ సిబ్బంది ఖాజా, సోమయ్య, లింగం, స్వప్న పూజారులు మల్లయ్య, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, గోవర్దన్ ఉన్నారు.

## అనసూయమ్మ మరణం బాధాకరం

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అశ్రునివాళి



**తొగుట జూలై09 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కాన్గల్ కు చెందిన మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి గారి శ్రీకాంత్ రెడ్డి మాతృమూర్తి అనసూయమ్మ మరణం చాలా బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.. కాన్గల్ లో అనసూయమ్మ దశ దిన ఖర్మ లో పాల్గొని ఆమె చిత్ర పటానికి నివాళిలు అర్పించి, ప్రగాఢ సంతాపం ప్రకటించారు.. బాసిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లను పరామర్శించారు. .ఘనపూర్ లో ఇటీవల మరణించిన పుల్లగూర్ల భాగ్యమ్మ, కుంభాల ఇస్తారమ్మ, మరుపల్లి నరేష్ గౌడ్ ల కుటుంబాలను వారు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కొమ్ము కిషన్ ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి,, బి ఆర్ ఎస్ నాయకులు కడతల రవీందర్ రెడ్డి, కొత్త కిషన్ రెడ్డి,బాణాపురం కృష్ణారెడ్డి, నామిలే భాస్కరా చారి, ఆస యాదగిరి, దోమల కొమురయ్య, బోధనం కనకయ్య, వేల్పుల స్వామి, కొమ్ము శరత్, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి,, కొమ్ము రాజశేఖర్, తగరం అశోక్, మంగ నర్సింలు, యాదగిరి, రాజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, భాను, శ్రీనివాస్, బాలయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోహెడలో డ్రగ్స్ అరికట్టడంపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**కోహెడ, జూలై 09 (ప్రజా జ్యోతి)** కోహెడ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నివారణకు పోలీసులు చురుకైన చర్యలు చేపట్టారు. నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానాస్పద ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ .. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలోని కిరాణా షాపులు, టీకొట్లు, పాన్ షాపులు తదితర ప్రదేశాల్లో గంజాయి, మత్తు పదార్థాల నిల్వ, రవాణా, విక్రయంపై ప్రత్యేక తనిఖీలు జరిపాం..అని తెలిపారు. గంజాయి కలిపిన చాక్లెట్లు, మత్తు పదార్థాలైన టాబ్లెట్లు లేదా పొడి రూపాల్లో ఎవరైనా నిల్వచేస్తే, అమ్మకాలు జరిపితే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే, నిల్వచేస్తే వెంటనే డయల్ 100 లేదా టోల్ ఫ్రీ నంబర్



1908 (తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో) కు సమాచారం ఇవ్వండి అని సూచించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కోహెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నూతన ఎస్ఐ పదవీ బాధ్యతలు చేపట్టిన లక్ష్మారెడ్డి

**హుస్నాబాద్, జూలై 09 (ప్రజా జ్యోతి):**ఏహుస్నాబాద్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ లక్ష్మారెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల




నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలకు వెళ్ళేటట్లు షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.

## కల్తీ కల్లు బాధితులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి

**హైదరాబాద్ :** కల్తీకల్లు తాగి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు పరామర్శించారు. ఈటల మాట్లాడుతూ కూలిపని చేసుకొనే వారు. కల్తీకల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. 7 మంది గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 15 మంది నిమ్స్ లో ఉన్నారు. చాలామందివి కిడ్నీలు పాడయ్యాయి. ఒకరు ఇంటిదగ్గరే చనిపోగా, ఇద్దరు ఆసుపత్రుల్లో చనిపోయారని సమాచారం. బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి. కల్లు కల్తీ కాకుండా ప్రభుత్వం నియంత్రించాలి. దీనిని తాగేవారంతా పేదవారని అన్నారు. కూలిపని చేసుకొనే వారు ఉపశమనం కోసం కొంతమంది కల్లు తాగే అలవాటు ఉంటుంది. కల్తీ కాకుండా నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముగ్గురు చనిపోయినారని సమాచారం.. ప్రభుత్వం కప్పి పుచ్చినా దాచినా ఇది దాగదు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి. బాధితులకు వైద్యం పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేస్తున్నాము. అధికారుల నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోంది.. కల్తీ నివారించాల్సిన వారు పట్టించుకోవడం లేదు. పది వేల కోట్లు ఆదాయం ఇప్పుడు 50 వేల కోట్లు అయ్యింది. ఎక్కువ అమ్మాలని డిపార్ట్మెంట్ ఒత్తిడి తెస్తుంది.

## భలే చౌక బేరం... సగానికి కార్లు...

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో పాత పెట్రోల్, డీజిల్ వాహనాలపై ప్రభుత్వం పెట్టిన ఆంక్షల వల్ల సెకండ్ హ్యాండ్ కార్ల ధరలు భారీగా పడిపోయాయి. గత కొద్ది రోజుల్లో పాత కార్ల ధరలు 40 నుండి 50 శాతం వరకు తగ్గాయి. ఢిల్లీ ప్రభుత్వ నియమాలు, కోర్టు ఆదేశాల కారణంగా పాత వాహనాల అమ్మకాలపై చాలా ప్రభావం పడిందని అక్కడి వ్యాపారులు అంటున్నారు. రాజధానిలో సుమారు 60 లక్షల పాత వాహనాలు ఈ ఆంక్షల వల్ల తీవ్రంగా ప్రభావితం అయ్యాయని చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అనే పరిశ్రమ సంఘం పేర్కొంది. ఢిల్లీలో జూలై 1 నుంచి పాత వాహనాలపై నిషేధం అమల్లోకి రావాలి. అయితే, ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్, పర్యావరణ మంత్రి ఇచ్చిన లేఖ తర్వాత ఈ నిషేధాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఇది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఎందుకంటే ఎండ్ ఆఫ్ లైఫ్ వాహనాలపై నిషేధం పూర్తిగా రద్దు కాలేదు. ఈ నిర్ణయం తర్వాత కూడా సీజ్ చేసిన వాహనాల భవిష్యత్తుపై గందరగోళం కొనసాగుతోంది. ప్రభుత్వం కొద్దిగా ఊరటనిచ్చినా పాత వాహనాల యజమానులు, వ్యాపారులకు పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదు.ఢిల్లీలో నిబంధనల ప్రకారం.. 15 ఏళ్లు నిండిన పెట్రోల్ కార్లను, 10 ఏళ్లు నిండిన డీజిల్ కార్లను నడపడానికి అనుమతి లేదు.

## రాయపోల్ ఎస్సై మానసను సన్మానించిన తిమ్మక్కపల్లి గ్రామస్తులు



**రాయపోల్ జూలై 09 ప్రజా జ్యోతి** రాయపోల్ మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మానసను బుధవారం తిమ్మకపల్లి గ్రామానికి చెందిన మహిళలు. గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మానస మాట్లాడుతూశాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకారం అందించాలని. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టారాజ్యంగా వివరిస్తే సహించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజలను. యువతను చైతన్యం చేసి గ్రామాల్లో ప్రశాంత వాతావరణ కోసం కృషి చేస్తామని తెలిపారు. యువత. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని మంచి భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచిగా చదువుకోవడానికి వారి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారిపై నిఘా వేసి ఉంచాలని. చదువుకుంటేనే విద్యార్థులకు సమాజంలో గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు యువత స్వస్తి చెప్పాలని పేర్కొన్నారు. తిమ్మకపల్లి గ్రామంలో ప్రజలందరూ ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని. మహిళలందరూ. గ్రామస్తులు తమను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నిర్మల రాజిరెడ్డి. యువజన నాయకులు ఇప్ప దయాకర్. కిరణ్ కుమార్ రెడ్డి. మల్లేశం. శ్రీకాంత్ రెడ్డి. మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలి

**24 గంటలు అందుబాటులో ఉంటాం**

**అక్కన్నపేట ఎస్సై చాతరాజు ప్రశాంత్**



**హుస్నాబాద్, జూలై 09 (ప్రజా జ్యోతి):** అక్కన్నపేట నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరించిన చాతరాజు ప్రశాంత్ మార్నింగ్ వాక్ లో భాగంగా బుధవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నేరుగా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతిరోజు మార్నింగ్ వాక్ చేస్తూ ఒక్కొక్క గ్రామాన్ని తిరుగుతూ గ్రామస్తుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు ఎల్లవేళలా ఉంటానన్నారు. ప్రజలు ఎప్పుడు వచ్చిన పోలీస్ స్టేషన్ లో సంప్రదించవచ్చని, 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.